శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కోవూరు ఎమ్మెల్యేగా.. ప్రశాంతిరెడ్డి ప్రమాణం



**కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె శాసనసభ సభ్యురాలిగా ఎన్నికైనందున శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని సమగ్రతతో కాడాతానని, నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాశక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తనయుడు అర్జున్‌రెడ్డిలు కూడా హాజరయ్యారు.

## పొంగూరు నారాయణ అనే నేను



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం :** పొంగూరు నారాయణ అనే నేను శాసనసభ సభ్యుడుగా ఎన్నికైనందున, శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుడిగా పొంగూరు నారాయణ అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని సభ మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. 16వ శాసన సభ సమావేశాలను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య ప్రారంభించారు. మొదటి సారిగా శాసనసభ్యులుగా డాక్టర్ పొంగూరు నారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనే నేను



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం :** కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనే నేను శాసనసభ సభ్యుడుగా ఎన్నికైనందున, శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుడిగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని సభ మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. 16వ శాసన సభ సమావేశాలను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య ప్రారంభించారు. మూడో సారిగా శాసనసభ్యులుగా కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.

## కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం



**కందుకూరు,జూన్ 21,ప్రభాతవార్త :** కందుకూరు ఎమ్మెల్యేగా ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కూటమి ప్రభుత్వం కొలువు దీరిన వేళ తొలి అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం మొదలు అయ్యాయి. ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొత్తగా ఎన్నికైన శాసనసభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. దైవసాక్షిగా ప్రమాణ స్వీకారం చేసిన ఇంటూరి నాగేశ్వరరావు ప్రమాణ స్వీకారం అనంతరం స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి ప్రొటెం స్పీకర్‌కు అభివాదం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయితీరాజ్ మంత్రి, పవన్‌కళ్యాణ్, ఐటి మంత్రి నారా లోకేష్ ను కలిసి ధన్యవాదాలు తెలిపారు.ఎమ్మెల్యే సతీమణి సౌజన్య, కుమారులు అవినాష్,సందీప్‌లు గ్యాలరీలో కూర్చుని ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని వీక్షించారు.20 సంవత్సరాల తరువాత కందుకూరు లో టిడిపి జెండా ఎగరడం పార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రమాణస్వీకారం అనంతరం మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తనకు ఎమ్మెల్యే అయ్యేందుకు అవకాశం కల్పించిన తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు సర్వదా రుణపడి ఉంటానని తెలిపారు.ఐటి మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అబివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని చెప్పారు.వెనుకబడిన ప్రాంతం అయిన కందుకూరు అభివృద్ధికి ఒక కార్యచరణ ప్రణాళిక తో ముందుకు వెళ్ళనున్నట్లు తెలిపారు.నియోజక వర్గంలోని పలు సమస్యలను ఎప్పటికప్పుడు అసెంబ్లీలో ప్రస్తావిస్తూ ప్రజల తరపున మాట్లాడతానని అన్నారు.మరోవైపు కూటమి సభ్యులు ప్రమాణస్వీకారం అనంతరం నియోజక వర్గంలోని అన్ని మండలాలలో బాణాసంచా కాల్చి ఆనందం వ్యక్తం చేస్తూ సందడి చేశారు. మండల పార్టీ అధ్యక్షులు,కొందరు ముఖ్యనేతలు ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.

## అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన కావలి ఎమ్మెల్యే కావ్య



**కావలి, జూన్ 21 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొంది చరిత్ర సృష్టించిన దగుమాటి వెంకట కృష్ణారెడ్డి(కావ్య కృష్ణారెడ్డి) అమరావతి లోని రాష్ట్ర అసెంబ్లీలో శుక్రవారం మధ్యాహ్నం 1.22 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకరణ అనంతరం ఎమ్మెల్యే కావ్య ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తదితర పెద్దలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.వారి ప్రశంసల్ని అందుకున్నారు. అమరావతి రైతులు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావులతో కలిసి కావలి ఎమ్మెల్యే కావ్య పాల్గొన్నారు. రైతుల పోరాటాన్ని వారు అభినందించారు. ప్రమాణ స్వీకరోత్సవం అనంతరం ఎమ్మెల్యే కావ్య మాట్లాడారు.కావలి నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

## అగ్ని ప్రమాద భాదితులకు మౌలిక వసతుల కల్పన : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 21,ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని బర్మాషల్ గుంట, రంగనాయకుల పేట ప్రాంతములో జరిగిన అగ్ని ప్రమాద భాదితులను కమిషనర్ వికాస్ మర్మత్ పరామర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భాదితులకు వెంటనే త్రాగునీరు,పారిశుద్ధ్యం, మెడికల్ క్యాంపులను తక్షణమే ఏర్పాట్లు చేయవలసినదిగా సంబందిత సిబ్బందికి ఆదేశించారు. భాదితులకు గ్యాస్ సిలిండర్లు అందజేసి వారికి గతములో కేటాయించిన ప్రభుత్వ గృహముల నిర్మాణము త్వరితగతిన పూర్తి చేయుటకు సంబంధిత శాఖల వారికి ఆదేశములు జారీ చేసినారు.కమిషనర్ ఆదేశాల మేరకు సంబందిత సిబ్బంది భాదితులకు తక్షణమే మంచినీరు ఏర్పాటు చేసి పారిశుద్ధ్యం చర్యలు చేపట్టినారు మరియు ప్రమాద ప్రదేశముల యందు మెడికల్ క్యాంప్ లను ఏర్పాటు చేసి అవసరమైన మందులను సరఫరా చేయడమైనది. కార్యక్రమం డిప్యూటీ కమిషనర్ డి.చెన్నుడు,ఎస్.సంపత్ కుమార్ ఇతర సంబందిత సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్ బ్యాంకు అందజేత



**చేజర్ల జూన్ 21 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని ఏటూరు మెయిన్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం బుక్ బ్యాంకు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బుక్ బ్యాంకు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఇఒ ,2 మస్తానయ్య పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులందరికి డైరి అందుకు సంబదించిన బుక్‌లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం రమణయ్య, సుబ్రమణ్యం, విద్యార్థుల తల్లిదండ్రులు, పిసి కమిటి చైర్మన్ రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయనిలు పాల్గొన్నారు.

## గరుడసేవ ఉత్సవంలో ఆత్మారామస్వామి వారు



**సంగం జూన్ 21 ప్రభాతవార్త :** సంగం మండలం అన్నారెడ్డిపాళెం గ్రామంలోని శ్రీసీతా లక్ష్మణ సమేత ఆత్మారామస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారు గరుడసేవ ఉత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని సుగంధ పరిమళ పుష్పాలతో అలంకరించారు. ఉభయకర్తలుగా కీర్తి శేషులు మెట్టు సుందరరామిరెడ్డి ,మెట్టు వెంకట సుబ్బా రెడ్డి, మెట్టు గోపాకృష్ణారెడ్డి, కీర్తి శేషులు లేబూరు కౌస ల్యమ్మ, కీర్తి శేషులు లేబూరు చంద్రశేఖర్‌రెడ్డి, కీర్తి శేషులు మెట్టు సీతారామిరెడ్డి, మెట్టు నరేష్‌రెడ్డి, నెల్లూ రు వేమారెడ్డి, మెట్టు వెంకట నరసారెడ్డి వ్యవహరించారు.

## ప్రమాదం జరిగిన తీరును మంత్రికి వివరించిన కలెక్టర్



**నెల్లూరు అర్బన్,జూన్21,ప్రభాతవార్త :** నెల్లూరు నగరం రంగనాయకులపేట బర్మాషెల్ గుంటలో శుక్రవారం భారీ అగ్ని ప్రమదం జరిగిన విషయం తెలిసిందే.ఈ ప్రమాదంలో సుమారు 13పూరి గుడిసెలు అగ్నికి దగ్ధమవడంతోపాటు ఆ మంటల్లో ఓ దివ్యాంగ మహిళ సజీవ దహనమైంది. అప్పటికప్పుడు రాష్ట్ర మంత్రి,నెల్లూరు సిటీ ఎమ్మెల్యే డాక్టర్ పొంగూరు నారాయణ స్పందించి. కలెక్టర్, జేసి,కమిషనర్,ఫైర్ అధికారుల్ని అప్రమత్తం చేశారు.ఘటనా స్థలానికి చేరుకుని, బాధితులకి అండగా నిలవాలని ఆదేశించారు.ఈ క్రమంలో శుక్రవారం మంత్రి నారాయణ నెల్లూరుకు విచ్చేశారు.అగ్ని ప్రమాదం జరిగిన బర్మాషెల్ గుంట ప్రాంతానికి కలెక్టర్ ఎం.హరినారాయణన్, కమిషనర్ వికాస్‌మర్మత్ ఆయనతో కలిసి చేరుకున్నారు. ఆయన బాధితుల్ని అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలాన్ని చూసిన నారాయణ చలించిపోయారు.

## నిత్యావసర సరుకులను అందజేసిన రెడ్ క్రాస్



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం :** అగ్ని ప్రమాదంలో తీవ్ర ఆస్తి ప్రాణ నష్టం జరిగిన బాధిత కుటుంబాలకు అవసరం అయిన సామాగ్రి, నిత్యావసర సరుకులను ఇండియన్ రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్, ఎమ్మెల్యే పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అందజేశారు. శుక్రవారం నెల్లూరు పాత చెక్ పోస్ట్ బర్మపాల్‌గుంట అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు, టార్పాలిన్ పట్టలు, హైజిన్ కిట్స్, కిచెన్ సెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బర్మపాల్ గుంట అగ్ని ప్రమాద బాధితుల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. అగ్ని ప్రమాదం దాటికి బాధితులు సర్వం కోల్పోయి రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా రెడ్ క్రాస్ ముందుండి సేవలందిస్తుందని తెలిపారు. రెడ్ క్రాస్ నుంచి బాధితులకు మరింత సాయం అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ దామిశెట్టి సుధీర్ నాయుడు, ఎంసి సభ్యులు మలిరెడ్డి కోటారెడ్డి, దాసరి రాజేంద్రప్రసాద్, గునుపాటి ప్రసాద్ రెడ్డి, చామర్తి జనార్ధన్ రాజు, డిజాస్టర్ మేనేజ్మెంట్ కన్వీనర్ తిప్పి రెడ్డి, సెక్రటరీ మస్తానయ్య, ప్రిన్సిపల్ గురునాథం రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం..

### వైసిపి కార్యకర్తలకు నాయకుల భరోసా

### ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటాం

### ప్రతి నియోజకవర్గంలో పర్యటిస్తాం



**నెల్లూరు రూరల్, జూన్ 21, ప్రభాతవార్త :** వైసిపి ఆవిర్భావం నుండి నెల్లూరు జిల్లా వైసిపికి కంచుకోటగా మారింది. అలాంటి పరిస్థితి నుండి గత ఎన్నికల్లో ఘోర పరాజయానికి కారణాలు ఎంతో అన్వేషించే పనిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నేతలు నిమగ్నమయ్యారు. నెల్లూరు మాగుంట లేఔట్‌లోని జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా ముఖ్య నేతలతో కలిసి కాకాని గోవర్ధన్ ఒరెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. గత వైభవం రావాలంటే ఏం చేయాలనే దానిపై ప్రణాళిక షురూ చేశారు. మళ్లీ నెల్లూరు జిల్లాలో వైసిపి బలోపేతం చేయడానికి కృషి చేస్తామని కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. పార్టీ నేతలు, కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. ప్రతి ఒక్కరూ నిత్యం ప్రజలకు అందుబాటులోనే ఉంటామని తెలిపారు. గతంఓ ఎన్నడూ లేని విధంగా జిల్లాలో వైసిపి శ్రేణులు పై టిడిపి నేతలు దాడులకు దిగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్తుల నష్టం కలిగించే మానసికంగా హింసిస్తున్నారని ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదని ఆయన తెలిపారు. ఇలాంటి అన్యాయాలు అక్రమాలను ధైర్యంగా ఎదుర్కొంటామని ఆయన తెలిపారు. గెలుపుకి ఓటమికి మధ్య తేడా స్వల్పమని లక్షల సంఖ్యలో వైసిపి నాయకులకు ఓట్లు రావడం జరిగిందని వారికి అండగా నిలిచే బాధ్యత మాపై ఎంతో ఉందని కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. 40 శాతం ఓటర్లు మాకు అండగా నిలిచారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా హింసాత్మక ఘటనకు పాల్పడుతున్నారని అలాంటి పద్ధతులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసిపి రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విక్రం రెడ్డి, కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, గూడూరు వైఎస్ఆర్‌సిపి ఇంచార్జి మేరిక మురళి, ఉదయగిరి ఇంచార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, సిటీ ఇంచార్జి ఖలీల్ అహ్మద్, జిల్లా ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శబరి శ్రీరామక్షేత్రంలో జనసేన నేతల ప్రత్యేక పూజలు



**నెల్లూరు,జూన్21 ప్రభాతవార్త–విద్య :** అఖండ విజయం సాధించి తొలిసారి జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా అసె ంబ్లీలో అగుడుపెటుతున్న సందర్భంగా శుక్రవారం జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ దంపతులు ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక దర్గామిట్ట శబరి శ్రీరామ క్షేత్రంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 111 టెంకాయలు కొట్టి వారి భక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కూటమిలో భాగంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేసిన జనసేన అన్నింటిని సొంతం చేసుకుని నూటికి నూరుశాతం విజయాలను సాధించిందన్నారు. చారిత్రాత్మక విజయం సాధించిన తమ అధినేత నేడు సగర్వంగా అసెంబ్లీలో అడుగు పెట్టడం గర్వకారణమన్నారు. జూన్ 4 నుండి రాష్ట్ర ప్రజలు తమ విజయాలను పండుగా జరుపుకోవటం జరిగిందన్నారు. అలాగే మంత్రిగా తన తోలి సంతకాన్ని ఉపాధి హామీ పదకాన్ని ఉద్యాన వన సంబందింత పనులకు కూడా అనుసంధానిస్తూ నిధులు మంజూరు చేయటం జరిగిందన్నారు. ద్వీతీయ సంతకాన్ని గిరిజన గ్రామాల్లో పంచాయితీ భవనాల నిర్మానాకికి సంభందించిదని గుర్తుచేశారు. రెండు రోజుల్లో 20 గంటలకు పైగా ఏకదాటిగా సమీక్షలు నిర్వహించి ప్రజలకు అవసరమైయ్యే పనులు చేయటం జరిగిందన్నారు. అన్నీ వర్గాల ప్రజలకు రాజ్యాధికారం దక్కేందుకు తమ అధినేత ఎప్పుడూ కృషిచేస్తూనే ఉంటారని పేర్కొన్నారు. ఇక పదవులు దక్కలేదని, కులాలు మార్చుకునేరావు, పేర్లు మార్చుకునేవారికి లెక్కలేదని ఎద్దేవా చేశారు.సాటి వ్యక్తుల గురించి మాట్లాడే ముందు ముద్ర గడ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని హెచ్చరించారు. తమ అధినేత విజయాన్ని అందరూ పండుగలా జరపుకోవటం సంతోసానిచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గనుకుల కిషోర్ సతీమణి విజయలక్ష్మి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, కృష్ణా పెన్నా జిల్లాల వీర మహిళా కోఆర్ డ్నేటర్ నాగర్నతం, జిల్లా నాయకులు నూనె మల్లిఖార్జున యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి కె.కృష్ణారెడ్డి, చిరంజీవి యువత జిల్లా అధ్యక్షులు ఈగి సురేష్, జనసేన నాయుకలు సుధామాధవ్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాద్యక్షులు బ్రహ్మంగుప్తా, కళ్యాణి, నాయకులు శ్రీనివాసులు, శ్రీలక్ష్మి ,ప్రశాంత్‌గౌడ్, శరవణ, షాజహాన్,హేమచంద్ర, శ్రీకాంత్, బాలు, తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ కాకర్ల అనే నేను



**వింజమూరు,జూన్21,ప్రభాతవార్త :** సురేష్ కాకర్ల అనే నేను శాసనం ద్వారా నిర్మితమైన భారతరాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం , విధేయత చూపుతానని ,భారతదేశ సార్వభౌమాధికారిన్ని , సమగ్రతను కాపాడుతానని , ఎమ్మెల్యేగా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణ సుద్ధితో నిర్వహిస్తానని, భయం కాని, పక్షపాతం కాని, రాగద్వేషాలు కానీ లేకుండా రాజ్యాంగాన్ని, శాసనాన్ని అనుసరించి ప్రజలందరికి న్యాయం చేకూరుస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నానంటూ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళి స్పీకర్ గోరంట్ల బుచ్చయ్యచౌదరికి అభివాదం చేసి అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖామంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, ఐటి శాఖామంత్రి నారా లోకేష్‌లను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఉదయగిరి నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా 9,621ఓట్లు మెజార్టీతో వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డిపై గెలుపొంది మొట్టమొదటిసారిగా కాకర్ల సురేష్ అసెంబ్లీలో అడుగుపెట్టారు. రెండేళ్ళ క్రితం వింజమూరు మండల కేంద్రంగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు వృత్తి, ఉపాది , ఆరోగ్య, భరోసా కార్యక్రమాలు , అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో సేవామూర్తిగా నిలిచారు. ఎన్నికల సమయానికి ముందుగా తనను ఉదయగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా నారా చంద్రబాబు నాయుడు ఖరారు చేయడం తో మరింత రెట్టింపు ఉత్సాహంతో ఎన్నికల బరిలో నిలిచి మేకపాటి కంచుకోటను బద్దలు కొట్టి ఉదయగిరి కోటపై తెలుగుదేశం జెండాను రెపరెపలాడించాడు. కాకర్ల సురేష్ ప్రమాణస్వీకారం సందర్భంగా వింజమూరు పట్టణంలో టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచుకుంటూ సంబరాలు చేశారు.

## కక్షలు, కార్పణ్యాలు పాల్పడకుండా ప్రజాభివృద్ధికి పాటుపడాలి

### కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



**కావలి, జూన్ 21 ప్రభాతవార్త :** కక్షలు, కార్పణ్యాలకు చోటివ్వకుండా కావలి నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడాలని కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కోరారు. కావలి పట్టణ 13వ వార్డు పుల్లారెడ్డినగర్‌లో వైసిపి నేత మన్నెమాల శ్రీనివాసులరెడ్డి ఇంటిని శుక్రవారం వైసిపి నేతలతో పరిశీలించారు. అధికార దుర్వినియోగంతో శ్రీనివాసులరెడ్డి ఇంటిని జెసిబిలతో కూలగొట్టారని ఆయన ఆరోపించారు. వైసిపికి ఈ ఎన్నికలలో మద్దతు ఇచ్చాడన్న నెపంతో ఈ ఇంటిని కూలదోశారన్నారు. బీద మస్తాన్‌రావు ఎమ్మెల్యేగా వున్నప్పుడు పాపిరెడ్డి చెరువులో ఆనాటి ఆర్డీవో పట్టా ఇవ్వడం జరిగిందన్నారు. మన్నెమాల శ్రీనివాసరెడ్డి చిన్న రైతు అన్నారు. అక్కడ ఇల్లు నిర్మిస్తుండగా తెలుగు దేశం నాయకులు కక్షపూరితంగా ఇంటిని కూలదోయడం దుర్మార్గమైన చర్య అన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా రెండు పర్యాయాలు పనిచేశానని ఎక్కడా ఇటువంటి చర్యలకు పాల్పడలేదన్నారు. బోగోలు మండలంలో 25 సంవత్సరాల నుంచి సాగు చేసుకుంటున్న భూమిని, పంట పొలాలను లాగేసుకుంటామని టిడిపి నాయకులు భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. విద్యా సంస్థలపై దాడులు చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అక్రమ లేఅవుట్లు కనీస నిబంధనలు పాటించకుండా వేశారన్నారు. తమ పాలనలో నుడా అనుమతితో రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు అనుగుణంగా 30 ఫీట్ రోడ్లు, డ్రైన్లు ఏర్పాటు చేశారన్నారు. ఈ రోజు టిడిపి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేస్తున్న కావ్యకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నన్నారు. కావలి నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తే సహకరిస్తానన్నారు. ఆయన వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమాలు



**వింజమూరు, జూన్21, ప్రభాతవార్త :** ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి పిలుపునందుకొని మండల బిజెపి అధ్యక్షుడు దేగా మధు ఆధ్వర్యంలో వింజమూరులోని శ్రీ వేదవ్యాస యోగా శిక్షణా కేంద్రంలో శ్రీవివేకానంద హైస్కూల్ అండ్ కాలేజ్, శ్రీనేతాజీ హైస్కూల్ అండ్ కాలేజీల్లో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పులిచర్ల నారాయణరెడ్డి మాట్లాడుతూ యోగాను స్థిరంగా కూర్చొని ఏకాగ్రతతో ఆసనాలు చేయడం పూర్వ కాలంలో మునులు చేసేవారని ప్రస్తుతం మన ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా యోగా చేయాలన్నారు. దక్షిణాంధ్ర ప్రాంత సహకార్యదర్శి పి.కోటేశ్వరరావ్, యోగా గురువు నోటి మాల్యాద్రి, వివేకానంద హైస్కూల్ అండ్ కాలేజీ కరస్పాండెంట్ మద్దూరు గోపాల్‌రెడ్డి, నేతాజీ కరస్పాండెంట్ కె.వి.రత్నం, ఎపి బిజెపి యువమోర్చా యువ నాయకులు శ్రీరాం శ్రీనివాసులు, బిజెపి నాయకులు మెంటా రమేష్ ఆర్.వి.కృష్ణారెడ్డి, జె.శ్రీనివాస్, సేదు శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌కె ఉన్నతపాఠశాలలో ఘనంగా యోగా దినోత్సవం



**వింజమూరు, జూన్21, ప్రభాతవార్త :** మండలంలోని చాకలికొండ రాధాకృష్ణ ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ,వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు వెలుగోటి కృష్ణ, తిరుపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో విద్యార్థులతో యోగా ఆసనాలు వేయించారు. యోగా అనే పథం సంస్కృతం నుండి పుట్టిందని అప్పట్లో దీన్ని యూజ్ అని పిలిచేవారని వాడుకలో అది యోగా గా మారిందని పేర్కొన్నారు. దైనందిన జీవితంలో ప్రతి రోజూ ప్రతి ఒక్కరూ యోగాను ఒక భాగంగా చేసుకోవడం వలన ఎలాంటి అనారోగ్యాలు దరిచేరవన్నారు. వజ్రాసనం , వృక్షాసనంతో విద్యార్థుల జ్ఞాపకశక్తి మరింతగా పెరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మాలకొండయ్య, పోలుబోయిన రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ భవనాన్ని ప్రభుత్వం స్వాధీనం చేసుకోండి



**మనుబోలు, జూన్ 21, ప్రభాతవార్త :** స్థానిక కోదండరామపురం పశువుల ఆసుపత్రి ఎదురుగా వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్న ప్రభుత్వ ఏఎన్ఎం క్వాటర్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని టీడీపీ నాయకులు శుక్రవారం తహశీల్దార్ కే.చిరంజీవిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. చాలా సంవత్సరాలుగా ఇక్కడ ఏఎన్ఎం క్వాటర్‌ను కొందరు ప్రైవేటు వ్యక్తులు స్వాధీనం చేసుకుని సొంత ఆస్తి లాగా వాడుకుంటూ వాటర్ ప్లాంట్ నిర్వహిస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఓ ప్రభుత్వ ఆస్తిని ప్రైవేటు వ్యక్తులు ఎలా వాడుకుంటారని తహశీల్దార్ దుస్థితికి తెచ్చారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందని, ఇలాంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించమని మనుబోలుకు చెందిన టీడీపీ యువనేత, తిరుపతి పార్లమెంటు కార్యదర్శి పచ్చిపాల రామిరెడ్డి తెలిపారు. దీనిపై తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆయన వెంట పార్టీ నాయకులు కలికి రమేష్‌రెడ్డి, రైతు కార్యదర్శి రాయపాటి కిరణ్‌కుమార్, బండ్ల హరి, పుట్టా మస్తాన్, సునీల్, కోసూరు ప్రసాద్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారాన్ని వీక్షిస్తూ నేతల హర్షం



**మనుబోలు, జూన్ 21, ప్రభాతవార్త :** సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసే సమయంలో టీవీలో సెల్‌ఫోన్‌లో వీక్షిస్తూ టీడీపీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. 20 ఏళ్ల తరువాత అసెంబ్లీలో అడుగుపెట్టిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గురించి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందంతో ఎగిరిగంతేశారు. రాష్ట్ర విభజన తరువాత మొదటి సారిగా ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అడుగుపెట్టిన గడియలను నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు. సర్వేపల్లి వైకాపా అభ్యర్థి వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీ అడుగు పెట్టిన గొప్పనాయకుడు అని పార్టీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి అభివర్ణించారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలుసుకుని తోటి శాసనసభ్యులు, జనసేన శాసనసభ్యులతో కలిసి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతుంటే మేమంతా అనుభూతికి లోనయ్యామని, ఇలాంటి గడియల కోసం ఎంతో కాలం ఎదురుచూశామని తెలిపారు. రాబోవు ఐదేళ్లలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి సహాయంతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపడతామని చెప్పారు.

## మలేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి



**నెల్లూరు టౌన్, జూన్ 21, ప్రభాతవార్త :** మలేరియా వ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. నెల్లూరు నగరం గాంధీ నగర్ మహిళా ప్రాంగణంలోని సేవాసదానం నందు మలేరియా నివారణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైద్య సిబ్బంది పిల్లలకు మలేరియా పట్ల అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని, నిల్వ నీటిలో దోమల వ్యాప్తి చెందుతాయని సూచించారు. సదనంలో పిల్లలు తీసుకోవాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కలిగించి ప్రతి శుక్రవారం డ్రైడేని పాటించాలని సూచించారు. డ్రైడే అనగా నిల్వ ఉండే ఆరు బయట వస్తువులను రోజంతా ఎండలో ఉంచి ఆ తర్వాత వస్తువులను శుభ్రం చేయాలన్నారు. నీరు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. వాడిన కొబ్బరిబోండాలు వివిధ వాహనాల టైర్లలో నీరు నిల్వ ఉంటే వాటిల్లో దోమల సంతతి త్వరగా అభివృద్ధి చెందుతాయని, ఈ దోమల వల్ల మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని సూచించారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మలేరియా వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సదనం అధికారిణి ఎం.అన్నపూర్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్వేత స్రవంతి, ఆశా రాజేశ్వరి, బాలికలు పాల్గొన్నారు.

## ఆరోగ్య భారతాన్ని నిర్మిద్దాం!సుఖసంతోషాలతో జీవిద్దాం!!



కలిగిరి, జూన్21, ప్రభాతవార్త; ప్రదాని చూపిన భాటలో నడుద్దాం!ఆరోగ్య బాటలో పయనిద్దామని మాజీ జాతీయ ఉత్తమ ఉపాద్యాయ గ్రహీత, బారతీయ జనతాపార్టీ రాష్ట్ర కౌనిస్సల్ సబ్యులు నందన వనం ప్రభాకర్‌రావు తెలిపారు.ప్రపంచ యోగా దినోత్సవం సందర్బంగా కలిగిరి జడ్పీ హైస్కూల్లో బిజెపి ఆద్వర్యంలో యోగాకార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈకార్యక్రమానికి మండల బిజెపి నాయకులు కార్యకర్తలు, జడ్పీహైస్కూల్ విధ్యార్డులు,ఉపాద్యాయులు పాల్గొన్నారు. ఈసంర్బంగా జరిగిన సమావేశంలో నందన వనం ప్రభాకర్‌రావు మాట్లాడుతూ మన శరీరన్ని సమన్వయం చేసే కార్యక్రమమే యోగా అన్నారు. ప్రాచీన ఋషులు పతంజలి.విశిష్ట ఋషులు యోగా సూత్రాలు మనకు అందించడం జరిగింద న్నారు. ఆదునిక యుగంలో మనం బుజించే ఆహారంవలన గుండెకు పనితగ్గి అనేక రకాల గుండెకు ,శరీరానికి సంభందించిన భయంకరమైన వ్యాదులు సంభవిస్తున్నాయన్నారు.గుండెజబ్బులు, మదుమేహ ంలాంటి వ్యాదులు శరీరానా నికి సంభందించినవేనన్నారు.ఇలాంటి అనేకవ్యాదులు యోగాద్వారానే నయం చేయబడు తున్నాయన్నారు. ఐఖ్యరాజ్యసమితిలోకూడా యోగాపై మన ప్రదాని నరేంద్రమోడీ ముసాయిదా ప్రవేశా ఎడితే 175దేశాలు మద్దతు ప్రకటించాయన్నారు. అందుకోసమేప్రతిసంవత్సరం జూన్21న ప్రపంచ యోగా దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాద్యాయులు భీమేశ్వం రావు, యంఇఒ సురేష్, పిఇటిఉపాద్యాయులు మురళి,బిజెపి నాయకులు హనుమారెడ్డి,వాకా మాల్యాద్రి,కదిరి వెంకట రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**నెల్లూరు,జూన్21 ప్రభాతవార్త-విద్య :** 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాని పురస్కరించుకుని శు క్రవారం నగరంలోని స్థానిక డికే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యోగా మిత్రమండలి, సెంట్రల్ బ్యూరోఆఫ్ కమ్యునికేషన్ క్షేత్రకార్యాలయం, నెహ్రూ యువకేంద్రం, పిఎంపి అసోసియేషన్ , రూడ్స్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఇంటర్ బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి (ఆర్ఐఓ), డికే జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమౌతుందన్నారు. చిన్నతనం నుండే విద్యార్థులు క్రీడులు, యోగాను నిత్యకృత్యాల్లో అలవరచుకోవాలన్నారు. దీంతో అనేక శారీరక రుగ్మతులు దరి చేరవని పేర్కొన్నారు. నేటి యాంత్రిక జీవితంలో అనేకమంది చిన్నారులు చిన్నతనంలోనే అనేక రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వీటినుండి భవిష్యత్ తరాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గీతా వైభవ్ ట్రస్ట్ నిర్వాహకులు బాషా గురూజీ మాట్లాడుతు భాతరీయ సనాతన ధర్మంలో యోగాకు ప్రత్యేక స్దానం ఉందన్నారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలనుకునే వారికి యోగా ఉత్తమ గురువుగా ఉపయోగ పడుతుందన్నారు. అనంతరం యోగాపై అవగాహన కల్పించేందుకు ఇతాకా విద్యార్థులు చేపట్టిన కార్యక్రమం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఇతాకా జిఎం సంగం జీవన్, ప్రిన్సిపాల్ రవికుమ్మమూరు, యోగా శిక్షకురాలు పద్యావతి, భాతర ప్రభుత్వ క్షేత్ర ప్రచార సహాయకులు హరికృష్ణ, యోగా మండలి సభ్యులు విజయ్‌కుమార్‌రెడ్డి నాగూర్, రసూల్, జెపీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఏకాగ్రత, ప్రశాంతత, ఆనందం, ఆరోగ్యం, జ్ఞానోదయం



**నెల్లూరు టౌన్, జూన్ 21, ప్రభాతవార్త :** యోగా చేయడం వల్ల ఏకాగ్రత, మానసిక ప్రశాంతత ఆనందం, జ్ఞానోదయం, మానసిక ఉల్లాసం, శారీరక సౌష్టవం ఇంకా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఐసీడీఎస్ నెల్లూరు జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ తెలిపారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంలోని బాలిక సదనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సంరక్షణ అధికారి బి.హేన సుజన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాజెక్టు డైరక్టర్ యోగ దినోత్సవం ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. శాంతియుతమైన, సమతుల్యమైన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని కోరుకుంటున్నానని అన్నారు. ఇలాంటి ప్రత్యేకమైన యోగ దినోత్సవం నాడు మీరు మీలో సామరస్యాన్ని, ప్రశాంతతకు అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె అంతర్జాతీయ యోగా దినోత్సవ 2024 శుభాకాంక్షలు తెలిపారు. సాధన మీ జీవితానికి ఆనందం, ఆరోగ్యం, జ్ఞానోదయం, ఇంకా ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తోందని అన్నారు. ఎన్సీపీసీ ఆదేశాల మేరకు జిల్లాలోని 30 ఆర్ఫనేజ్ హోమ్స్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు విజయవంతంగా నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్, కార్యాలయ సిబ్బంది, వైసీపీఎస్, సీసీఐఎస్ సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

## సైదాపురంలో టీడీపీ శ్రేణులు సంబరాలు



**సైదాపురం, జూన్ 21, ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గం నుంచి మూడో సారి ఎమ్మెల్యేగా గెలుపొందిన కురుగొండ్ల రామకృష్ణ అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసినందున మండల కేంద్రమైన సైదాపురంలోని పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శుక్రవారం భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రాజు, మాజీ మండల అధ్యక్షులు కృష్ణంరాజు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లురెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రాజు, పార్టీ సీనియర్ నాయకులు రమణయ్యనాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, దయాకర్‌రెడ్డి, కేపీరాజు, సురేంద్ర, కిరణ్‌కుమార్, శ్రీనివాసులునాయుడు, రమేష్‌బాబు, హరినాథ్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో శారీరక మానసిక ఆరోగ్యం



ముత్తుకూరు, జూన్22, ప్రభాతవార్త : యోగాతో ఆరోగ్య, శారీరక, మానసిక, ఉల్లాసం, కలుగుతుందని ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజె రావు వెల్లడించారు. శుక్రవారం పదవ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని యోగా ఫర్ సెల్ఫ్ అండ్ సొసైటీ అనే థీమ్‌తో జరుపుకుంటునట్లు ఆయన తెలిపారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ సాధన చేయడం వల్ల ఆరోగ్యంతో పాటు శారీరక, మానసిక ఉల్లాసంగా ఉంటుందన్నారు. యోగా మన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేటి సమాజంలో యెగా తప్పనిసరి అని తెలియజేశారు. యోగా సాధన వలన కలిగే అనేక ప్రయోజనాలు గురించి సాధన వలన కలిగే అనేక ప్రయోజనాలు గురించి ప్రపంచ వ్యాప్తంగా అవగాహన కల్పించడం, అంతర్జాతీయ యోగా దినోత్సవం లక్ష్యమన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టు సామాజిక బాధ్యతలో భాగంగా పోర్ట్ ప్రభావిత గ్రామాల్లో పాఠశాలలతో పాటు ఆసక్తి గలవారికి యోగా అభ్యసనానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. యోగా గురువు శివ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పోర్ట్ ఉద్యోగులు యోగా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కస్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్, సిఓఓ రాజన్‌బాబు, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, ఏజిఎం గంగా సతీష్, వివిధ విభాగాల హెచ్ఓడీలు, ఉద్యోగులు, అడ్మిన్ టీమ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మదేవంలో టిడిపి సంబరాలు



ముత్తుకూరు, జూన్21, ప్రభాతవార్త : సర్వేపల్లి ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకార బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మండలంలోని బ్రహ్మదేవం పంచాయతీలోని టిడిపి నాయకులు సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమానికి టిడిపి మండల నాయకులు మల్లికార్జునయాదవ్, మైనార్టీ నాయకులు ఫషీఉల్లా, అక్కయ్యగారి ఏడుకొండలు, దండు శ్రీనివాసులు తదితరులు హాజరైయ్యారు. అనంతరం సర్వేపల్లి ఐటీ విభాగ నాయకులు తిరుమలశెట్టి సతీష్‌నాయుడు మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గాన్ని తన జీవితం అంకితం చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా మండల, స్థానిక నాయకులు సంబరాలు చేసుకున్నారన్నారు. టిడిపి ప్రభుత్వం రావడం వల్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని, వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు రాజ్యమేలాయన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మదేవం నాయకులు ఆలిముత్తు, వల్లూరు మోహన్‌రావు, బద్రి, దాసరి శివప్రసాద్, శోభన్, బొలిగర్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## యోగా మాష్టర్ పద్మమ్మను సన్మానించిన శిష్య బృందం



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెంలోని యోగా మాష్టర్ పద్మమ్మను కౌన్సిలర్ కంఠా అనంతమ్మ, పద్మమ్మ శిష్య బృందం ఆమెకుశాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా మాష్టార్ పద్మమ్మ మాట్లాడుతు యోగా అనేది ప్రాచీనమైనదని ఆమె తెలిపారు. నిత్యం యోగాసనాలు చేయడం వల్ల ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. అనేక ఆరోగ్య సమస్యలకు యోగా పరిష్కారం చూపిందని ఆమె తెలిపారు. ఈసందర్భంగా ఆమె గురువులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో యోగసాధకులు పాల్గొన్నారు.

## ప్రహరీ ధ్వంసం చేశారు



**కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త :** కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డికి సంబంధించిన సర్వే నెంబర్ 1013లో ఉన్న 40 సెంట్ల స్థలానికి చుట్టూ కట్టిన ప్రహరీ గోడను గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ప్రహరీ గోడను పూర్తిగా ధ్వంసం చేశారని పచ్చిపాల సాయికుమార్‌రెడ్డి శుక్రవారం కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ పనిని జక్కంరెడ్డి భాస్కర్‌రెడ్డి చేసి ఉంటారని తాము భావిస్తున్నామని ఈ మేరకు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తుతం భాస్కర్‌రెడ్డిపై కోవూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ కేసు కూడా నమోదైందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై విచారించి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ప్రధాని చొరవతో పురోగతిలోకి రాష్ట్రం



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం :** ప్రధాని నరేంద్ర మోడీ చొరవతో, దూరదృష్టి, అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌లు మోడీతో సత్సంబంధాలు కలిగి ఉండడంతో రాష్ట్రం పురోగతి వైపు పరుగులు తీయనుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కర్నాటి ఆంజనేయ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని రామ్మూర్తి నగర్‌లో ఉన్న బిజెపి జిల్లా కేంద్ర కార్యాలయంలో ఆంజనేయ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానితో చంద్రబాబు నాయుడుకి ఆయనతో పాటు జనసేన పార్టీ అధ్యక్షుడు మంత్రి పవన్ కళ్యాణ్‌లకు మంచి సంబంధాలు ఉన్నాయని, అలాగే విద్యావంతులైన విలువలతో కూడిన మంత్రులు ఉండడంతో తిరోగమనములో ఉన్న రాష్ట్రం పురోగతికి వెళ్తుంది అనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదన్నారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాని తన సహాయ సహకారాలు అందిస్తానని మాట ప్రధాని తన సహాయ సహకారాలు అందిస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం జరిగిన అన్యాయాలు, అక్రమాలు దుర్మార్గాలు వీటన్నింటికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని, వారందరిని న్యాయస్థానంలో నిలబెట్టేలా చూడాలని చంద్రబాబు నాయుడుకి కర్నాటి విజ్ఞాప్తి చేశారు. అలాంటి వారి విషయంలో ఉదాసీనతగా వ్యవహరించకూడదన్నారు. రాష్ట్రంలో వైసిపికి ప్రతిపక్ష హోదా కూడా లేదని గుర్తు చేశారు. రాష్ట్రంలో అసెంబ్లీలో జరిగే ప్రతి సభలో కూడా ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా కార్యకలాపాలు సాగించే విధంగా అసెంబ్లీలో కొనసాగాలన్నారు. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చలో లేకుండా బూతు పురాణాలకే పరిమితం అయిపోయిందని ప్రజా సమస్యల పరిష్కారమే అజజెండాగా సమావేశాలు కొనసాగాని, గత వైసిపి పాలకులు లాగా అసెంబ్లీకి సంబంధం లేని మహిళలను కూడా దుర్భాష లాడడం జరిగిందని, అలాంటి చర్చలకు అవకాశం ఇవ్వకుండా ఈ నూతన టిడిపి ప్రభుత్వం వ్యవ హరించాల న్నా రు. రాష్ట్ర అభివృద్ధిప్రయోజనాల ను దృష్టిలో ఉంచుకొని పరిపాలన సాగించాలన్నారు. వైసిపి ప్రభుత్వం తాము చేసిన తప్పులను పట్టించుకోకపోగా, ప్రజలు తమకు ఓట్లు వేయలేదని తప్పుపడుతున్నారని ఆయన అన్నారు. అలాగే ఈవిఎంలను కేంద్ర ప్రభుత్వం తమకు అనుకూలంగా మార్చుకున్ననే తప్పు పట్టడం విచిత్రంగా ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీగా మీకు గుర్తింపు లేకపోయినా గెలిచిన అభ్యర్థులు అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వం తప్పు చేస్తే, తప్పనిసరిగా ప్రశ్నించాల్సింది. ప్రతిపక్షమేనన్నారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం కూడా ప్రతిపక్షం పై ఉందన్నారు. గతంలో తాము అధికారంలో లేమని ఒకసారి ప్రతిపక్ష నేతలందరూ అసెంబ్లీని బాయ్ కట్ చేశారని, ప్రతిపక్షం మరోసారి బాయ్ కట్ చేయకూడదన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో నిర్మాణాత్మకమైన చర్చలు అసెంబ్లీలో కొనసాగాలని అలాగే అందులో వైసిపి నేతలు కూడా భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఇప్పటికే రాష్ట్రం రాజధాని లేకపోలవరం పూర్తికాక అనేక సమస్యలతో సతమతమవుతుందన్నారు. రాజధాని అమరావతికి పోలవరం పూర్తయ్యేందుకు నరేంద్ర మోడీ సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. కేంద్ర సహకారంతో అమరావతి రాజధాని వేగవంతంగా పూర్తి చేస్తే తద్వారా రాష్ట్ర ఖజానాకి ఆదాయం వస్తుందన్నారు. అలాగే రైతులకి ఇవ్వాల్సిన స్థలాలను తక్షణమే అందజేయాలన్నారు. తద్వారా వ్యాపారాల లావాదేవీలు మొదలవడంతో పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుందన్నారు. ప్రస్తుతం ఈ జిల్లాలో కొత్త కొత్త రాజకీయాలకు తెర తీస్తున్నారన్నారు. జిల్లాలో ఇసుక క్వార్ట్జ్ మైనింగ్ సిలికా లాంటి వాటిని దోచేసి ప్రశ్నించిన వాళ్ళపై కేసులు నమోదు చేశారని వీళ్ళందరిని దృష్టిలో ఉంచుకుని ఫిరాయింపుదాలను పార్టీలో చేర్చుకోకుండా చూసుకొని దోచుకున్న వాళ్లపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లాలోని శాసన సభ్యులను ఆయన కోరారు. గతంలో వైసిపి నేతలు బలవంతంగా వాలంటీర్ల చేత రాజీనామా చేయించారని, తీవ్రమైన అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వాలంటీర్లకు ఉద్యోగాలు ఇవ్వకుండా ఉద్యోగమే పరమావధిగా పనిచేసిన వాలంటీర్లను తిరిగి ఉద్యోగాలలో కొనసాగించాలని తెలిపారు. ఈ జిల్లాలో ఎన్డీఏ కూటమి గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్ రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్, దాసరి రాజేంద్రప్రసాద్, గంజం పెంచల ప్రసాద్, ముక్కు రాధాకృష్ణ గౌడ్, లెక్కల రాజశేఖర్ రెడ్డి, అవినాష్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో గ్రాడ్యుయేషన్‌డే



**బిట్రగుంట, జూన్ 21 ప్రభాతవార్త :** కావలి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని బోగోలు సెక్టార్ విశ్వనాధరావుపేట పంచాయతీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో, జువ్వలదిన్నె సెక్టార్ సిఆర్‌పాళెం పంచాయతీలోని తాటిచెట్లపాళెం అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఇటీవల పూర్వ ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా శుక్రవారం గ్రాడ్యుయేషన్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ బాట పిల్లలకు బంగారు బాట, తెలివికి, ఆరోగ్యానికి ఇది చక్కని బాట అంటూ చిన్నారులతో, తల్లిదండ్రులతో అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు. విశ్వనాధరావుపేట పంచాయతీ పరిధిలోని రామస్వామిపాళెం 2 పరిధిలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ కోటేశ్వరి, అంగన్వాడీ కార్యకర్తలు సి. హెచ్. లక్ష్మి, ఎ.ఆదిలక్ష్మి, టి.నిర్మల, ఝాన్సీరాణి, పి.రమాదేవి, పి.రాణిలు పాల్గొనగా జువ్వలదిన్నె సెక్టార్ పరిధిలో తాటిచెట్లపాళెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుహాసిని, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని టి.మంజుల, అంగన్వాడీ కార్యకర్తలు పి.అంకమ్మ, టి.విజయలక్ష్మి, టి.అరుణలు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**బిట్రగుంట, జూన్ 21 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని,విద్యార్థులకు యోగా విశిష్టత, యోగా ఆసనాల ద్వారా దృఢమైన ఆరోగ్యం, ఉల్లాసం కలుగుతుందని అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాలలో బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాధ్‌ఠాగూర్, గంగాధర్‌లు పాల్గొన్నారు.

## మాలేపాటిని పరామర్శించిన గౌడ నేత యం.యస్.గౌడ్



కావలి రూరల్, జూన్ 21 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కావలి నియోజకవర్గ టిడిపి నేత మాలేపాటి సుబ్బానాయుడు తీవ్ర అస్వస్థతకు గురై చెన్నై అపోలో వైద్యశాలలో చికిత్స తీసుకొని ఆరోగ్యం మెరుగుపడటంతో నెల్లూరులోని వారి స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా గౌడ సంఘం కమిటీ సభ్యులు, కావలి రూరల్ మండలం తుమ్మలపెంట టిడిపి ప్రధాన కార్యదర్శి యం.ఎస్.గౌడ్ శుక్రవారం కావలి రూరల్ మండల గౌడ సంఘ నేతలతో కలిసి మాలేపాటి సుబ్బానాయుడుని కలిసి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి వత్తిడులకు లోనుకాకుండా ప్రశాంతంగా వుండి ప్రజాక్షేత్రంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలని యం.యస్.గౌడ్ కోరారు.

## ఎన్‌సిసి థర్డ్ ఆఫీసర్‌గా తిప్పిరెడ్డి కొండారెడ్డి నియామకం



కావలి రూరల్, జూన్ 21 ప్రభాతవార్త : మహారాష్ట్రలోని నాగపూర్‌లో ఈ ఏడాది జనవరి 29వ తేది నుండి మార్చి 28 వరకు పిఆర్‌సిఎన్ శిక్షణ పూర్తి చేసుకుని వచ్చిన కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన ఎన్‌సిసి కేర్‌టేకర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి థర్డ్ ఆఫీసర్‌గా ఎంపిక కావడం జరిగింది. తిరుపతి జిల్లా వాకాడులోని ఎన్‌బికెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎన్‌సిసి వార్షిక శిక్షణా శిబిరంలో 10(ఎ) నావల్ యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోచంగవే, సిఐ అరుణ్‌శర్మలు థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డికి భుజకీర్తులని ధరింపజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లెఫ్టినెంట్ కమాండర్ మాట్లాడుతూ ఎన్‌సిసికి కొండారెడ్డి సేవ చేసి తద్వారా కేడెట్స్‌కు, దేశానికి మంచి చేయాలని కోరారు.

## ప్రతి రోజు విద్యార్థులు యోగాసనాలు చేసే అలవాటు చేసుకోవాలి



కావలి రూరల్, జూన్ 21 ప్రభాతవార్త : విద్యార్థులు ప్రతి రోజు యోగాసనాలు చేసే అలవాటు చేసుకోవాలని కావలి ఫైర్ అధికారి రామ్‌సిద్దార్ధ్ తెలిపారు.కావలిలోని డాక్టర్ లక్ష్మీకృష్ణారావు విశ్వోదయ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. నెల్లూరు నెహ్రూ యువ కేంద్రం యూత్ కోఆర్డినేటర్ ఇ.మహేంద్రరెడ్డి సౌజన్యంతో ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ, రహీం ఛారిటబుల్ ట్రస్ట్ అబ్దుల్ అలీం, గుడ్‌మెన్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు సోమిశెట్టి బ్రహ్మయ్య, టైంటు హెల్ప్ నందిపాటి రమేష్‌ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. యోగా గురువు యం.గోపాల్ పాఠశాల విద్యార్థులకు తాడు ఆసనం, వృక్ష ఆసనం, అర్ధచక్ర ఆసనం, త్రికోణ ఆసనం, శాశాంక ఆసనం, శులభ ఆసనం, అర్ధ హలాసనం, వక్రాసనం మీద అవగాహన కల్పించారు. గురువు చూపిన ఆసనాలు విద్యార్థులు క్రమశిక్షణతో చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న కావలి ఫైర్ అధికారి రామ్‌సిద్దార్ధ్ మాట్లాడుతూ యోగాసనాలు విద్యార్థులు ప్రతి రోజు చేయడం వల్ల మంచి ఆరోగ్యం, సంతోషం, జ్ఞాపకశక్తి, క్రమశిక్షణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.ద్వారకానాథ్‌చౌదరి, ఉపాధ్యాయురాలు కళ్యాణి, పిఇటి ఉపాధ్యాయుడు శివకుమార్‌రెడ్డి, వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, రత్నమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ యం.వి.ప్రసాదరావు, ఘంటసాల రామచంద్రయ్య, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా యోగా డే కార్యక్రమాలు



కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు యోగా కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి యోగాపై మరింత అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు



కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త : కోవూరులోని రత్నం ఆంగ్ల మాద్యమ పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా డే సందర్భంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ బి. సురేష్ మాట్లాడుతూ యోగా అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక ప్రధాన భాగం కావాలన్నారు. ప్రతిరోజూ యోగా చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం యోగా మాస్టర్లకు బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఇండ్ల రాఘవేంద్ర ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు సుబ్బారావు, మురళీ, యోగా మాస్టర్లు ఉన్నారు.

## రాఘవ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ అందజేత



కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త : కోవూరులోని రాఘవ ఆంగ్ల మాద్యమ పాఠశాలకు పాఠశాల పూర్వ విద్యార్థి సమర్‌రెడ్డి , శ్వేతారెడ్డిలు వాటర్ ఫిల్టర్‌ను తమ గుర్తుగా పాఠశాల కరస్పాండెంట్ మారుతీ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మారుతీ కుమార్ సమర్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## జిజిహెచ్‌లో పండ్లు పంపిణీ చేసిన మల్లికార్జున యాదవ్



నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం : జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అయిన కొణిదెల పవన్ కళ్యాణ్ తొలిసారిగా అసెంబ్లీలో అడుగు పెట్టిన సందర్భంగా శుక్రవారం నగరంలోని దర్గామిట్టలో ఉన్న సర్వజన ప్రభుత్వ పెద్ద ఆసుపత్రిలో జనసేన నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ రోగులకు పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ సందర్భంగా నూనె మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మనసున్న మారాజు అని జనసేన పార్టీ జిల్లా నేత నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాన్ రాష్ట్రానికి దేవుడిచ్చిన వరమని పేర్కొన్నారు. సమాజంలో కల్మషం లేని వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారని వారిలో పవన్ కళ్యాన్ ఒకరని కొనియాడారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 21కి21 అంటే నూరు శాతం ఫలితాలను సాధించిన ఘనత జనసేన పార్టీకి దక్కుతుందన్నారు. రాష్ట్రంలో పేదలకు మంచి రోజులు వచ్చాయని, పవన్ కళ్యాణ్‌తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని నూనె మల్లికార్జున యాదవ్ స్పష్టం చేశారు. పవన్ కళ్యాణ్‌కు ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సూచనల మేరకు నూనె మల్లికార్జున యాదవ్ సారథ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగరత్నమ్మ, శ్రీరామ్, గునుకుల కిషోర్, వై. రవికుమార్, కె. కృష్ణారెడ్డి, మార్కెట్ సురేష్, చిత్తూరు రాము, పవన్ కుమార్, సివి రమణ, మహేష్, హసీనా, జనసేన నాయకులు, వీర మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీని కౌరవ సభగా మార్చిన ఘనుడు జగన్



నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం : దేవాలయం లాంటి అసెంబ్లీని, ప్రతిపక్ష నేతలపై దాడులకు దిగుతూ అసభ్య పదజాలాలతో వారిని దూషిస్తూ ఒక కౌరవ సభగా మార్చేసిన ఘనుడు చరిత్రలో ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్ మాత్రమేనని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ షాబీర్ ఖాన్ తెలిపారు. శుక్రవారం నగరంలోని టిడిపి జిల్లా కేంద్ర కార్యాలయంలో సాబీర్ ఖాన్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం చేసిన దాష్టికాలని ప్రజలు గమనించే నేడు వైకాపాకు ప్రతిపక్ష హోదా కూడా లేని తీర్పును ప్రజలు ఇచ్చారన్నారు. గతంలో ఈ రాష్ట్ర స్థితిగతులను మార్చి చట్టాలు చెయ్యాల్సిన శాసనసభలో గత ముఖ్యమంత్రి మొదలు మంత్రులు వైకాపా శాసనసభ్యులు ఇష్టారీతిగా ప్రతిపక్షాలను దుర్భాషలాడుతూ కౌరవ సభగా మారిన అసెంబ్లీ నేడు బాబు అడిగినంత గౌరవ సభగా మారిందన్నారు. ప్రతిపక్ష హోదా కూడా లేని వైకాపా ఇప్పటికైనా గతంలో చేసిన తప్పులను తెలుసుకొని నడుచుకోవాలని హితవు పలికారు. గత ఐదేళ్ళు వైకాపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీరని అన్యాయాన్ని చేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వంలో శాసన సభలో ప్రమాణ స్వీకారం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల వవన్ కళ్యాణ్‌కి శాసన సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అదే విధంగా వైకాపా క్రికెట్ టీం 11 మందికి నెల్లూరు పార్లమెంట్ కమిటీ తరుపున క్రికెట్ కిట్‌ను బహుకరిస్తున్నామని వైకాపా 11 మంది శాసనసభ్యుల్లో ఏ ఒక్కరైనా వచ్చి ఈ కిట్‌ను స్వీకరించాలని పిలుపునిచ్చారు. కెప్టెన్‌గా ఎలాగో జగన్ రెడ్డి ఉంటాడు కనుక వైస్ కెప్టెన్‌గా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని పెట్టుకుంటాడు. ఏది ఏమైనప్పటికీ కనీసం ఆటల్లో ఉండే నీతినైనా వైకాపా నేర్చుకోవాలని తప్పుడు విధానాలను మార్చుకోవాలని సాబీర్ హితవు పలికారు. ఈ ఐదేళ్లలో నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వ సారధ్యంలో రాష్ట్ర రాజధాని నిర్మాణం, రాష్ట్రాభివృద్ధి పోలవరం నిర్మాణం, వ్యవస్థలకు పూర్వ వైభవం రావడాన్ని జగన్ రెడ్డి కళ్ళు మూసుకోకుండా చూడాలన్నారు. నీతిని మరిచిన జగన్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు. ఇక కనీసం పులివెందుల నియోజకవర్గ శాసన సభ్యుడిగా నైనా జగన్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి న్యాయం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శి కనపర్తి గంగాధర్, మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి అస్లాం 36వ డివిజన్ ఇంచార్జి ఎస్ఎ రసూల్, మైనారిటీ సెల్ కార్యదర్శి సత్తార్, అఫ్జల్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణని కలిసిన శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, హిందూపురం ఎమ్మెల్యేగా బాలకృష్ణ శుక్రవారం అసెంబ్లీలో మూడో సారి ఆయన ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం అసెంబ్లీ ప్రాంగణంలో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో ఉండే ఎంతో మంది యువ రాజకీయ నాయకులకు బాలకృష్ణ ఆదర్శప్రాయుడని కోటంరెడ్డి అన్నారు.

## శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో యోగా దినోత్సవం

**జలదంకి, జూన్21, ప్రభాతవార్త:** జలదంకి శ్రీసాయి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శుక్రవారం అంతర్‌జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగజరుపుకున్నారు. పియిటి మాస్టర్ ప్రభాకర్‌రెడ్డి విద్యార్ధులచేత ఆసనాలు వేయించారు. ఈసందర్భంగ కరస్పాండెంట్ అయ్యల్‌రెడ్డి మాట్లాడుతుఆసనాల వలన తల, మరియు వివిధ కఠిన భాగాల్లో రక్తం బాగా ప్రసరించి మంచి ఆక్సీజన్ సరఫరా అయి ఉల్లాసంగ వుంటారని తెలియజేశాడువైస్ ప్రన్సిపల్ హారిక మాట్లాడుతు యోగా మానవ శరీరానికి సంబందించిన అంశమని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 21,24 వార్డు సచివాలయాలలో సియం, డిప్యూటీ సియం, ఎమ్మెల్యే ఫోటోల ఏర్పాటు



**కావలి, జూన్ 21 ప్రభాతవార్త :** కావలి మున్సిపాల్టీ పరిధిలోని 21,24 వార్డుల సచివాలయాలలో శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిల ఫోటోలను ఏర్పాటు చేశారు. కావలి ఎమ్మెల్యే కావ్య అసెంబ్లీలో ప్రమాణం చేస్తున్న సమయంలో ఈ ఫోటోలను సచివాలయాలలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శి రావెళ్ళ భాస్కర్, జనసేన పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, 24వ వార్డు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ బి.ఎల్.వి.ప్రవీణ్‌కుమార్, 13వ వార్డు జనసేన పార్టీ ఇన్‌చార్జ్ రామాంజనేయులు, 24వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ కావేటి చినకోటయ్య, తెలుగుయువత పట్టణ అధ్యక్షుడు కావేటి శివకుమార్, 21,24 వార్డుల టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి మహిళ ఆర్థికంగా ఎదగాలి
## ఇద్దరు మహిళలకు 20 వేలు ఆర్థిక సహాయం



**కావలి, జూన్ 21 ప్రభాతవార్త :** ప్రతి మహిళ తమ కాళ్లపై నిలబడి ఆర్థికంగా ఎదగాలని ప్రవాస భారతీయులు పేరూరి శంకరరావు పిలుపునిచ్చారు. కావలి పట్టణంలోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న కుట్టు శిక్షణా కేంద్రాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. కుట్టు శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. వారు కుట్టిన డ్రస్సులను పరిశీలించారు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న 5 సంవత్సరాల హేమంత్‌కుమార్‌కు 10 వేలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్.కె.సునియా ఫీజు నిమిత్తం 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రవాస భారతీయులు పేరూరి శంకరరావు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. జీవనోపాధి పొందేందుకు కుట్టు మిషన్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఉచితంగా శిక్షణ ఇస్తూ కుట్టు మిషన్ కూడా అందజేస్తున్న శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు పొన్నగంటి మాధవిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సుగుణ ఆయుర్వేద వైద్యశాల నిర్వాహకులు కనకేశ్వరరావు, కమల్‌కుమార్, అళహరి పద్మావతి, తదితరులు పాల్గొన్నారు. తమ కేంద్రాన్ని సందర్శించడం ఎంతో సంతోషంగా వుందని మాధవి తెలిపారు.

## మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా మంచిది



**కావలి, జూన్ 21 ప్రభాతవార్త** : మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదపడుతుందని పలువురు తెలిపారు. కావలి గొట్టిపాటి కొండపనాయుడు కళ్యాణమండపంలో శుక్రవారం బిజెపి కావలి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. యోగా గురువుగా గునుపూడి సుబ్బరాయుడు యోగాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మనందం, యోగా గురువు సుబ్బరాయుడులు మాట్లాడారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ చేసిన కృషి ఫలితమే ఈ రోజు విశ్వవ్యాప్తంగా యోగా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఏటా యోగా దినోత్సవాన్ని ఒక ప్రత్యేక థీమ్‌తో జరుపుకుంటారన్నారు. ఈ ఏడాది మహిళా సాధికారిత కోసం యోగా ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వింతా రంగారెడ్డి, కావలి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ సి.వి.సి.సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంచిపాక కమల, జిల్లా ఉపాధ్యక్షులు పూనూరు మాధవిరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, కూరాకుల సవీంద్ర, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళీకృష్ణ, యువమోర్చ నాయకులు దేవుండ్ల రాకేష్, మట్టా మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాల్లో సైతం యోగా



**కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త :** భారత యోగా శాస్త్రం అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాల్లో సెతం ప్రాచూర్యం పొందింని పాఠశాల కరస్పాండెంట్ వై. నందకిషోర్ తెలియజేశారు. కోవూరులోని న్యూలిటిల్ ఫ్లవర్స్ ఆంగ్ల మాద్యమ పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూరప్, అమెరికాలో సైతం పాఠశాలల్లో యోగా శిక్షణ ఇస్తున్నారన్నారు. సహజ యోగా ధ్యాన మందిర్ కోఆర్డినేటర్ విష్ణుప్రసాద్, మాట్లాడుతూ . పతంజలి మహర్షి యోగా శాస్త్రాన్ని ప్రతిపాదించడం ద్వారా మానవ జాతికి ఎనలేని సేవచేశారన్నారు. యోగా శాస్త్ర వివరాలు శరీరాన్ని , మేదస్సును, ఆత్మను అనుసంధానం చేస్తాయన్నారు. మానవుని వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించడానికి యోగా ఉపకరిస్తుందన్నారు. యోగాసనాలు అభ్యాసం చేయడం ద్వారా మానసిక ఆందోళనలు తగ్గించి మెదడుకు విశ్రాంతి కలిగిస్తుందన్నారు. యోగాసనాలను ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. మండల మాజీ కోఆర్డినేటర్ సుబ్బారావు, నరసింహరావులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వై. అనిత్, ప్రధానోపాధ్యాయులు కోటయ్య ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## విద్యాశాఖ నేతృత్వంలో ర్యాలీ



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండల విద్యాశాఖ ఆద్వర్యంలో నగర పురువీదులలో నేను బడికి పోతా కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమంలో తహసిల్దారు సురేష్‌బాబు, ఎం పిడిఒ రాజ్యలక్ష్మి, ఐటిడిఎ ఏఎంఒ శాంతకుమారి మాటాడుతు మండలంలో డ్రాప్‌అవుట్స్ పిల్లలందర్ని పాఠశా లలో చేర్పించాలని మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలని ఆమె కోరారు. ఎంఇఒ దిలీప్‌కుమార్ మాట్లాడుతు రాష్ట్ర విద్యాశాఖ డ్రాప్‌వుట్స్‌పైన ప్రత్యేక శ్రద్ద పెట్టడం జరిగిందని అన్నారు. ఏఎల్ ఎస్‌కో ఆర్డినేటర్ సుబ్రమణ్యం మాట్లాడుతు బాలకార్మికులను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సరస్వతీ శిశుమందిర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త :** భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని జూన్ 21 వ తేదిని 10 సంవత్సరాల క్రితం అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించారు. అంతర్జాతీయ యోగా దినోత్స వం సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో సరస్వతీ శిశుమం దిరంలో గల శ్రీ పతాంజలి ధ్యాన యోగ ఆనంద నిలయంలో యోగా గురువు కల్లూరు బ్రహ్మయ్య యోగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు, జిల్లా కార్యదర్శి కాసా శ్రీనివాసులు, యోగా విద్యార్దులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం



నెల్లూరు, జూన్ 21, ప్రభాతవవార్త – వైద్యం : యోగా చేయడంతో శారీరక, మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యవంతంగా జీవించవచ్చని ఎంఎస్ఆర్ స్థానిక సెంటర్ అడ్వైజర్, అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా కేంద్ర ప్రభుత్వ న్యాయవాది దాసరి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం నగరంలోని మద్రాస్ క్రిశ్చన్స్ సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు జిల్లా శాఖలో ఉన్న స్పాస్టిక్ సెంటర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు ఒక గంట పాటు యోగ ఆసనాలు అభ్యసించడం వల్ల గుండె కోశ వ్యాధులు, బిపి, షుగర్ తదితర వ్యాధులను అదుపులో ఉంచే అవకాశం ఉంటుందన్నారు. నిత్య జీవితంలో ఎన్నో రకాల మానసిక, శారీరక ఒత్తిళ్లతో సతమతమవుతున్న ప్రజలు, విద్యార్థులు సైతం యోగాను అభ్యసించడం వలన పలు రకాల ఆరోగ్య పరమైన రుగ్మతల నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉంటుందన్నారు. నేటి ఆవశ్యకతలో ఉద్యోగ వ్యాపార రంగాలతో పాటు విద్యార్థులకు కూడా యోగ చేయవచ్చున్నారు. సమాజంలో ప్రతి వ్యక్తి జీవితంలో యోగ నిత్య కృత్యంతో భాగం కావాలన్నారు. ప్రస్తుత తరుణంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అహ్లాదకర వాతావరణ మధ్య ప్రశాంత వదనంలో చేసుకునే యోగాబబ్యాసం ఎంతో ఊరట నిస్తుంది. ప్రతి ఒక్కరూ యోగా ప్రాముఖ్యతను గుర్తించి మానసిక వాతావరణం సంపూర్ణ ఆరోగ్యవంతులుగా జీవించేందుకు సంసిద్ధులు కావాలన్నారు. మానసిక, శారీరక ఒత్తిళ్లను అధిగమించేందుకు యోగా ఒకటే తరుణోపాయం అన్నారు. ప్రపంచానికి భారతదేశం ఇచ్చిన ఓ గొప్ప దివ్య ఔషదం యోగ. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరి, వాసు, స్పాస్టిక్ సెంబర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల ఆశాజ్యోతి పవన్ కళ్యాణ్



నెల్లూరు, జూన్21 ప్రభాతవార్త–విద్య : తమ పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ భవిష్యత్ తరాల ఆశాజ్యోతి అని జనసేన పార్టీ జిల్లా నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం తొలిసారి పవన్ అసెంబ్లీలో అడుగు పెట్టిన సందర్భంగా నూనె ఆధ్వర్యంలో స్థానిక ఆమని గార్డెన్స్‌లో భారీగా సంబరానలు చేసుకున్నారు. భారీ కేక్‌ను కట్ చేసి పంచి పెట్టారు. అలాగే భాణా సంచా పేల్చి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రజలకు పవన్ దేవుడు ఇచ్చిన వరమన్నారు. సమాజంలో కల్మషం లేని వ్యక్తులు అరుదుగా చూస్తుంటామని, వారిలో పవన్ కళ్యాణ్ ఒకరన్నారు. గత ప్రభుత్వ హయాంలో అధికార మదంతో మంత్రులు అనరాని మాటలు అన్నా చిరునవ్వుతో తమ అధినేత భరించారన్నారు. రాష్ట్ర ప్రజల ఆశీర్వాదంతో 21 స్థానాల్లో పోటీ చేసిన తమ అభ్యర్థులు 21 స్థానాల్లో విజయం సాధించటం జరిగిందని, దేశంలో ఏ మరే ఇతర రాజకీయ పార్టీలకు సాధ్యం కాని నూరుశాతం ఫలితాలను సొంతం చేసుకోవటం హర్షనీయమన్నారు. రాష్ట్రంలో పేదలకు మంచి రోజులు వచ్చాయని, పేదరిక నిర్మూలతోపాటూ రాష్ట్రాభివృద్ధిని కూడా కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టించనుందన్నారు. తమ పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్‌కుమార్ సూచనల మేరకు ఈ కార్యక్రామన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగరత్నమ్మ, శ్రీరామ్, గునుకుల కిషోర్ ,వై.రవికుమార్, కే.కృష్ణారెడ్డి, మార్కెట్ సురేష్, చిత్తూరు మహేష్, సివి రమణ, హసీనా, తదితరులు పాల్గొన్నారు.

## సమాజాభివృద్ధిలో చదువే కీలకం



కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త : ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని మారంరెడ్డి బలరామిరెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన పాఠశాల విద్యార్థిని పోట్లూరి చరితసాయికి దాత బలరామిరెడ్డి 5,116లు ప్రోత్సాహక బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను చదువుకున్న ఈ పాఠశాలలోని ప్రతిభావంతులైన విద్యార్థులను ఈ విధంగా ప్రోత్సహించడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. ఇదే స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని వి. రాధారాణి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థిని ఇటీవల పదవ తరగతి పరీక్షల్లో 528 మార్కులు సాధించి తమ పాఠశాల పేరు ప్రతిష్టతలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ప్రతి విద్యార్థి పోటీతత్వాన్ని అలవరుచుకుని దాతలు ఇచ్చే ప్రోత్సాహాన్ని అందుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## గీతాంజలిలో ఘనంగా అంతర్జాతీయ యోగా వేడుకలు



కోవూరు, జూన్ 21 ప్రభాతవార్త : కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ మరియు ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుర్వేదిక్ వైద్యురాలు డాక్టర్ వి. శిరీష మాట్లాడుతూ యోగాను ప్రతి విద్యార్థి అభ్యసిస్తే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి రావడమే కాకుండా వారిలో ఏకాగ్రత, శారీరక ఆరోగ్యం, ఆలోచనలపై నియంత్రణ ఉంటుందన్నారు. ప్రాచీన భారత యోగా మానవుని యొక్క శరీరాన్ని మనస్సును ఆత్మతో అనుసంధానిస్తుందన్నారు. తద్వారా మనిషి యొక్క సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందన్నారు. యోగా శిక్షకులు డాక్టర్ చక్రధర్‌రావు మాట్లాడుతూ యోగాసనాల ద్వారా మెదడు, గుండె ఇతర అవయవాలను రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు, కళాశాల సిబ్బందికి యోగాసనాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ పి. కుమార్‌బాబు, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాధిపతి వై. మురళీకృష్ణ, ఉమెన్ ప్రొటెక్షన్ సెల్ ఆఫీసర్ డాక్టర్ కె. విజయ, విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు. ఈ సందర్భంగా యోగా గురువులను ప్రత్యేకంగా సన్మానించారు.

## నేడు కొండబిట్రగుంటలో జేష్టమాస పౌర్ణమి గరుడ సేవ

బిట్రగుంట, జూన్ 21 ప్రభాతవార్త : బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం ఏరువాక పౌర్ణమి సందర్భంగా శ్రీవారికి గరుడ సేవ కార్యక్రమాన్ని దాతల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

## యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది



కావలి, జూన్ 21 ప్రభాతవార్త : యోగా ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రముఖ యోగా శిక్షకులు జనార్దన్‌రెడ్డి గురుజీ, సావిత్రి గురుజీలు తెలిపారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, రోటరీ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల మినీ ఇండోర్ స్టేడియంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు యోగా కేంద్రాలకు చెందిన యోగా సాధకులు, పలు విద్యా సంస్థలకు చెందిన ఎన్‌సిసి , ఎన్ఎస్ఎస్ విద్యార్థులు 600 మంది సామూహిక యోగా ప్రదర్శనలో పాల్గొన్నారు. యోగా శిక్షకులు యోగా ప్రదర్శనలను నిర్వహించారు. అనంతరం పలు యోగా కేంద్రాల్లోని నిర్వాహకులను జ్ఞాపికలతో సత్కరించారు. యోగా వల్ల వచ్చే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి యోగా సందేశాన్ని రెడ్‌క్రాస్ యోగా కేంద్రం కన్వీనర్ కె.హరినారపరెడ్డి వినిపించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు, అటవీశాఖ అధికారి ప్రవీణ్, రోటరీ క్లబ్ అధ్యక్షులు చెన్నంశెట్టి దినేష్, యోగా నిపుణులు నల్లూరు రవికుమార్, రెడ్‌క్రాస్, రోటరీ క్లబ్ ప్రతినిధులు డాకారపు రవిప్రకాష్, డాక్టర్ కె.మాధవరెడ్డి, స్వర్ణలత, వెంకట సుబ్బయ్య, ఒరుగంటి వెంకటేశ్వర్లు, మొగల్ సలీంబేగ్, రమేష్‌రెడ్డి, షమారోహింబేగం, జెబి కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.మాల్యాద్రి, అభయం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు యిలింద్ర శ్రీవాణి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతిరెడ్డి ప్రమాణస్వీకారం ఒక చరిత్ర



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ప్రత్యక్ష ఎన్నికలలో పోటీచేసి తొలి మహిళా శాసనసభ్యురాలుగా ప్రమాణస్వీకారం చేసి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఒక చరిత్ర సృష్టించారని మండల టిడిపి నాయకులు బత్తల హరికృష్ణ ప్రశంసించారు. వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రమాణస్వీకారంచేయడంతో మినగల్లు టిడిపి నాయకులు సంబరాలు నిర్వహించారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామిని ప్రశాంతిరెడ్డి నెరవేరుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చాక్‌లేట్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తులసి సురేష్, శంకవరపు నరసింహులు, సిహెచ్ అంకయ్య, గ్రామ సర్పంచ్ బొర్రు పూజిత, దాసరి సుబ్బయ్య, తాటిపర్తి పెంచలయ్య, గోదిన గణేష్, బిజెపినాయకులు శివకుమార్, అల్లబాబు తదితరులు పాల్గొన్నారు.

## " శ్రీకారం " కవితా సంపుటి ఆవిష్కరణ



**బుచ్చి జూన్ 21 ప్రభాతవార్త :** సర్వజన సేవా ట్రస్టు మరియు పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని రవీంద్రభారతీ ఏసి కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రపంచ సంగీత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన డాక్టర్ చీదరాల చెన్నయ్య రచించిన " శ్రీకారం " కవితా సంపుటిని ఆవిష్కరిం చారు. అనంతరం కళారత్న అవార్డు గ్రహీత లు వేపాలి విఠల్ మహేశ్వరరావు, చేవూరి అశ్వీని, ఉషా మోహన్‌రాజు, డి శ్రీదేవి, గంగాధరి పద్మావతి, బలిజేపల్లి నాగరత్నం, బి.అనీష్, దేరెడ్డి ఎల్లారెడ్డి, డాక్టర్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు. మిరియాల లక్ష్మీ,లు ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆచార్య పద్మశ్రీ కొలకలూరి ఇనాక్, మాజీ స్పీకర్ , శాసనమండలి సభ్యులు సిరికొండ మదుసూదనాచారి, లయన్ డాక్టర్ ఎస్‌పి భారతీ, సినీ దర్శకులు చంద్రమహేష్, మాజీ తెలంగాణ రాష్ట్ర పోలీస్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్, రచయిత్రి డాక్టర్ రాధా కుసుమ, దైవజ్ఞశర్మ, మురళీమోహన్‌రాజు, పుస్తక రచయిత, డాక్టర్ చీదరాల చెన్నయ్య, బి.విరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో రోగాలకు చెక్



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం :** ప్రతి రోజు యోగాసనాలు వేస్తే అనారోగ్యాలు దరిచేరవని మెడికవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సెంటర్ హెడ్ డాక్టర్ బిందు భార్గవ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నగరంలోని ఆసుపత్రిలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిందు భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ యోగా చేస్తే అనారోగ్యాలు దరిచేరవని, శారీరకంగానే కాకుండా మానసికంగానూ ప్రశాంతంగా ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందితో యోగా నిపుణులు ప్రసన్న కుమార్, స్వప్నలు యోగాసనాలు వేయించారు. యోగాలో ఉన్న అసనాలు వాటి ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అలాగే యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. యోగాతో ఒత్తిడి ఆందోళన నిరాశ భయం ఇతర ఆరోగ్య రుగ్మతల నుండి బయటపడవచ్చున్నారు. అలాగే ఊబకాయం, గుండె జబ్బులు, కాలేయ వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చున్నారు. నిరంతరం యోగా చేస్తే మధుమేహ వ్యాధి గ్రస్తులు ఇతర అనారోగ్యాలకు గురికారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టేట్యూట్ సెంటర్, మెడికల్ సూపరింటెండెంట్ యశ్వంత్ రెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనే నేను



**నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం :** సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనే నేను శాసనసభ సభ్యుడుగా ఎన్నికైనందున, శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపుతానని, భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని నేను స్వీకరించబోయే కర్తవ్యాన్ని శ్రద్ధాసక్తులతో నిర్వహిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ శాసన సభ సభ్యుడిగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనే నేను సభ నియమాలకు కట్టుబడి ఉంటానని సభ మర్యాదలను పాటిస్తానని, సంప్రదాయాలను గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నాను. 16వ శాసన సభ సమావేశాలను ప్రొటెం స్పీకర్ గోరంట్ల బుచ్చయ్య ప్రారంభించారు. మొదటి సారిగా శాసనసభ్యులుగా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని సోమిరెడ్డి కలిశారు.

## కరెంటు నిలుపుదల

నెల్లూరు, జూన్ 21, ప్రభాతవార్త – వైద్యం : 33/11 డైకస్ రోడ్డు సబ్ స్టేషన్‌లోని 11 కెవి రామయ్య బడి ఫీడర్ మరమ్మతుల కారణంగా అలంకార్ సెంటర్, బ్రాహ్మణ వీధి, రాజాగారి వీధి, శివాలయం తదితర ప్రాంతాలలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 1 వరకు 33/11 ఎంజి నగర్ సబ్ స్టేషన్ నందు 11 కెవి ఎంఎస్ఆర్ ఫీడర్ మరమ్మతుల కారణంగా బ్రహ్మానంద పురం, బెజవాడ ఓబుల్ రెడ్డి నగర్, డిఈఓ ఆఫీస్, బొల్లినేని హాస్పిటల్ తదితర ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు 33/11 బివి నగర్ సబ్ స్టేషన్ నందు 11 కెవి సప్తగిరి ఫీడర్, 11 కెవి అంబర్ ఫుడ్ ఫీడర్‌ల నందు మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా సప్తగిరి లేఔట్, సప్తగిరి కాలనీ, జనశక్తి నగర్, కొండయపాలెం, ఓల్డ్ వేదయపాలెం, కావేరి నగర్, భవాని స్కై టవర్స్ తదితర ప్రాంతాలలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ సోమశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చిరుతపులి సంచారం కలకలం...అవాస్తవమని తేల్చిన అధికారులు



**ఉదయగిరి, జూన్21, ప్రభాతవార్త :** మండలకేంద్రమైన ఉదయగిరిలోని దుర్గంకి వెళ్లే అటవీ మార్గంలో మేక చనిపోయి ఉండటం, చిరుతపులి దాడిచేసినట్లుగా కలకలం రేపింది. సమాచారం అందుకున్న పోలీస్‌శాఖ, అటవీశాఖ అధికారులు సంఘటనా స్థలాన్ని చేరుకుని చిరుతపులి దాడి చేసినట్లు ఆనవాళ్లు దొరకలేదని వెల్లడించారు. ఉదయగిరి సి.ఐ వి.గిరిబాబు సంఘటనా స్థలంలో పులి దాడిచేసినట్లుగా లేదని, కుక్కల దాడిలో మేక మృతి చెంది ఉంటుందని తెలియజేశారు. అనంతరం మరోసారి సాయంత్రం అటవీశాఖ రేంజ్ ఆఫీసర్ ఉమామహేశ్వర్‌రెడ్డి తన సిబ్బందితో కలిసి వెళ్లి ఆ ప్రాంతమంతా క్షుణ్ణంగా పరిశీలించగా ఎలాంటి చిరుతపులి సంచరించినట్టు ఆనవాళ్లు లేవని, ప్రజలు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ప్రజలు నిర్ధారించారు. అడవిలోకి మేకల్ని తీసుకెళ్లే కాపర్లు జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. కిందస్థాయి సిబ్బంది ప్రజలు చిరుతపులి దాడిగా భ్రమపడిచెప్పిన మాటలు అవాస్తవమని ప్రస్తుతానికి ఉదయగిరి ప్రాంతంలో ఎక్కడా చిరుతపులి సచారం లేదని ఆయన తెలియజేశారు.

## రొట్టెల పండగకు అన్ని ఏర్పాట్లు చేయాలి



నెల్లూరు కార్పొరేషన్, జూన్ 21, ప్రభాతవార్త : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని శుక్రవారం ఉదయం నెల్లూరు రూరల్ శాసన సభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదేశాలతో ఆయన సోదరులు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్పొరేషన్ ఛాంబర్ లో కమిషనర్ వికాస్ మర్మత్ ను కోరారు. ఈ సందర్భంగా గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయనకు వివరించమన్నారు. పండగకు అవసమగు అన్ని టెండర్లు పూర్తిచేయాలని కోరామనిచెప్పారు. అలాగే అన్ని పనులు నాణ్యతగా చేసి, భక్తులకు అన్ని వసతులతో ఏర్పాట్లు చేయాలని కోరారు. మా ప్రభుత్వం వచ్చిన తరువాత మొదటి రాష్ట్ర పండుగ అని, రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అధికారుల సహకారంతో రొట్టెల పండుగను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని వసతులను కల్పించి, అంగరంగ వైభవంగా రొట్టెల పండుగను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి కుంభకోణానికి పాల్పడడం దురదృష్టం అని, ఇటువంటి చర్యలు పురావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రాష్ట్ర మున్సిపల్ మంత్రి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేలు నగర కార్పొరేషన్ కమిషనర్ కు సూచించడం జరిగిందని, ఇప్పటికే విజిలెన్స్ ఎంక్వయిరీ వేశారని, ఈ చర్యలకు పాల్పడ్డ అధికారులు, అనాధికారులు, రాజకీయ నాయకులు, సంబంధిత లైసెన్సు ఇంజనీర్లు పైన కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశామని వివరించారు. ఈ ఫోర్జరీ వ్యవహారంలో నలుగురు కార్పొరేటర్ల సహకారంతో పాల్పడిన లైసెన్స్ ఇంజనీర్ల లైసెన్స్ రద్దు పరిచి శాఖాపరమైన చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఆ నలుగురు కార్పొరేటర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరామని తెలియజేశారు. పై కార్యక్రమంలో టిడిపి నాయకులు షంషుద్దీన్, నూకరాజు మదన్, దాట్ల చక్రవర్దన్ రెడ్డి, అరవ శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జీలు పటాన్ సాబీర్ ఖాన్, కనపర్తి గంగాధర్, మన్నేపల్లి రఘు, తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్జరీ వ్యవహారంకు పాల్పడ్డ అధికారులకు సస్పెన్షన్ ఉత్తర్వులు-కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 21, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ సంతకం ఫోర్జరీ వ్యవహారంలో ముందస్తు విచారణ అనంతరం ఇద్దరు టౌన్ ప్లానింగ్ అధికారులు, మరో ఇద్దరు సచివాలయ వార్డు ప్లానింగ్ అండ్ రెగులేషన్ కార్యదర్శులను బాధ్యులుగా గుర్తించి వారు నిర్వహిస్తున్న విధులనుండి తాత్కాలికంగా తొలగిస్తూ సస్పెన్షన్ ఉత్తర్వులను కమిషనర్ జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా వివరాలు వెల్లడించారు. ఆరోపణలపై వివరణ కోరుతూ పైన సూచించిన వారికి గతంలో కమిషనర్ షోకాజు నోటీసులు జారీ చేయగా, అందుకు వారు అందించిన వివరణ సంతృప్తికరంగా లేదని ప్రకటిస్తూ నిర్ణయం తీసుకున్నామని కమిషనర్ పేర్కొన్నారు. వీరుతో పాటు ఆరోపణలపై ఒక లైసెన్స్ ఎల్.టి.పి కు షోకాజ్ నోటీసును జారీ చేశారు. ఆ ఎల్.టి.పి నుంచి వ్రాతపూర్వక వివరణ అందుకున్నాక తదుపరి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. వీరి స్థానంలో ఇంఛార్జీలుగా దశయ్య, ప్రకాష్ బాబులను నియమించినట్లు కమిషనర్ ప్రకటించారు.

## కలెక్టర్‌ను కలిసిన గిరిధర్‌రెడ్డి



**నెల్లూరు అర్బన్, జూన్21, ప్రభాతవార్త :** శుక్రవారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ నారాయణన్‌ను కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్‌కు సంబంధించి కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు. అనంతరం కలెక్టర్‌కు మొక్కను ఇచ్చి అభినందించారు.

## 'పల్లా ' నియామకం హర్షణీయం



**వింజమూరు, జూన్21, ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులును రాష్ట్ర కమిటీ అధ్యక్షుడిగా నియమించడం హర్షణీయమని చల్లా సోదరులు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, మండల టిడిపి నాయకులు చల్లా శ్రీనివాసులు, మాల్యాద్రిలు మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి బిసి సామాజిక వర్గానికి పార్టీలో తగిన ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహిస్తూ ఎంతో మంది రాజకీయంగా ఎదిగేందుకు తోడ్పాటును అందిస్తుందన్నారు. టిడిపి అంటేనే బిసి వర్గాల పక్షపాతిగా నిలిచిపోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసులును కీలకమైన రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పగించారన్నారు. పార్టీలో యువకులకు సముచిత స్థానం కల్పించాలనే లక్ష్యంతో పార్టీ ఈనిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. పల్లా శ్రీనివాసు లు కూడా అధిష్ఠానం ఆదేశాలను బాధ్యతగా స్వీకరించి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే నేతలకు సముచిత స్థానం అందించాలని కోరారు.

## శాసనసభ్యునిగా కురుగొండ్ల రామకృష్ణ ప్రమాణస్వీకారం



**రాపూరు, జూన్21ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గంలో మూడవసారి ఎమ్మెల్యేగా అఖండ విజయం సాధించిన కురుగొండ్ల రామకృష్ణ శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. వెలగపూడిలోని శాసనసభలో ఆయన ఈ ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యేగా కురుగొండ్ల రామకృష్ణ ప్రమాణాస్వీకారం చేయడం పట్ల రాపూరు మండలంలో నాయకులు హర్షం వ్యక్తం చేశారు. వెంకటగిరి నియోజకవర్గం చరిత్రలో ఇప్పటి వరకు మూడు సార్లు శాసనసభ్యునిగా ఎన్నికైన వారు ఎవరూ లేరనిఅటువంటిది వెంకటగిరి నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది కురుగొండ్ల రామకృష్ణ చరిత్రలోనిలిచారని పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణసహకారంతో మండలంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు నిర్వహించి ప్రజలకు అవసరమైన మౌళిక వసతులుఏర్పాటు చేయడం జరుగు తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, యంపీపీ కుమ్మరి గుంట ప్రసన్న, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, బొజ్జనపల్లి, తూమాయి, అకిలివలస గ్రామాల సర్పంచ్‌లు ఏటూరు నాగభూషణం రెడ్డి, ఫైడిపూల చంద్రమోహన్, చెన్ను పెంచల రెడ్డి, మండల కోఆప్షన్ సయ్యద్, పలువురు యంపీటీసిలు, మండలంలోని పలు గ్రామాల టిడిపి నాయకులు వున్నారు.

## నిజాయితీకి నిలుపుటద్దం సునీతమ్మ



**నెల్లూరు క్రైం, జూన్ 21, ప్రభాతవార్త :** మానవత్వం మిగిలే ఉందని, నిజాయితీ బ్రతికే ఉందని పేర్కొనే ఘటన శుక్రవారం నెల్లూరు నగరంలో చోటుచేసుకుంది. తనకు దొరికిన రూ. 3 లక్షల రూపాయలను నిజాయితీగా పోలీసులకు అప్పగించిన నిరుపేద మహిళ వివరాల్లోకెలితే అనంతసాగరం మండలం రేవూరు శంకర నగరం బీసీ కాలనీకి చెందిన మేముల శీనయ్య అనే శక్తి మినీ బైపాస్‌లో ఆటోలో ప్రయాణిస్తూ పూలే బొమ్మ వద్ద దిగిన తర్వాత తన వద్దనున్న నగదు సంచిని చూసుకోగా కనిపించకపోవడంతో ఆందోళనకు గురై బాలాజీ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన అవసరాల నిమిత్తం తెచ్చుకున్న మూడు లక్షల రూపాయిలు నగదు మినీ బైపాస్‌లో ఆటోలో ప్రయాణిస్తూ పోగొట్టుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నెల్లూరు నగరం దుర్గా మిట్ట, సిండికేట్ బ్యాంకు సమీపంలోని బ్రహ్మానందపురంకు చెందిన మకర సునీత అనే మహిళ తన భర్త చనిపోవడంతో కూలి చేస్తే గాని జీవనం జరగని పరిస్థితుల్లో మినీ బైపాస్‌లోని ఓ బట్టల దుకాణంలో స్వీపర్ పనిచేస్తూ జీవనం సాగిస్తుంది. ఈ క్రమంలో మీనీ బైపాస్ మెయిన్ రోడ్డు పైన ఒక సంచి కనిపించగా దాన్ని ఓపెన్ చేసి చూస్తే అందులో మూడు లక్షల రూపాయిల నగదు కనిపించింది. వెంటనే తనకు దొరికిన బ్యాగుతో బాలాజీ నగర్ పోలీసులను సునీత సంప్రదించింది. బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్, హౌస్ ఆఫీసర్ ఆదేశాల మేరకు క్రైమ్ బ్రాంచ్‌కి చెందిన సాయి మరికొంతమంది పోలీస్ సిబ్బంది దీనిపై విచారణ చేస్తుండగా వారికి ఒక ఫోన్ కాల్ రావడం నగదు తనకు దొరికిందని ఒక మహిళ చెప్పడంతో వారు మొదట అవాక్కై తరువాత ఆ మహిళ ఉన్న ప్రదేశానికి వెళ్లి ఆమెతో మాట్లాడగా రోడ్డుపైన తనకు నగదు దొరికిందని సునీత అనే మహిళ నిజాయితీగా వారికి నగదు అప్పచెప్పడంతో వారు ఎంతో గౌరవంగా ఆ మహిళను బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి బాలాజీ నగర్ పోలీస్ అధికారుల సమక్షంలో ఆమె చేతి గుండానే నగదు పోగొట్టుకున్న శీనయ్యకు నగదు ఇప్పించడంతో బాధితుడు చెప్పలేని సంతోషం పొందాడు. ఈ సంఘటన మొత్తంలో భర్తను కోల్పోయి పని చేస్తే కానీ కడుపు నిండని పరిస్థితుల్లో ఉన్న నిరుపేద మహిళ తనకు దొరికిన మూడు లక్షల రూపాయిలను నిజాయితీగా పోలీసులకు అప్పగించింది. అంటే ఈ సమాజంలో ఎక్కడో ఓ చోట మానవత్వం మిగిలే ఉంది. నిజాయితీ బ్రతికే ఉందని నిరూపితమైంది.